# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 232 | పేజీలు: 4 | వెల: రూ.3/- శుక్రవారం 29 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## సర్వేలో సీఎం వివరాలు నమోదు

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

### తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి

### పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ..మిగతా 2లో



## మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ..మిగతా 2లో





## ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

### దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..

### కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి ..మిగతా 2లో

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు: మాజీ మంత్రి తలసాని



హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ..మిగతా 2లో

## రైతు భరోసాకు ఎగనామం

### రుణమాఫీ పేరుతో పంగనామాలు



- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

2



2

## వయనాడ్ ఎంపీగా ప్రియాంక గాంధీ ప్రమాణస్వీకారం

# రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సును ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

మహబూబ్ నగర్, నవంబర్ 28(ప్రభాత ఉదయం) జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ వద్ద నిర్వహిస్తున్న రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సు ను ప్రారంభించి స్టాల్స్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , మహబూ నగర్ రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సు ను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ వద్ద నిర్వహిస్తున్న రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సు ను ప్రారంభించి స్టాల్స్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం. శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు. రైతు అవగాహన సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన 150 స్టాళ్లను పరిశీలించి, తదనంతరం రైతు అవగాహన సదస్సు విచ్చేసిన రైతులతో మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆదర్శ రైతులు, వ్యవసాయ రంగ మేధావులు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు, తెల్లకార్డు లేకపోవడం, బ్యాంకు, ఆధార్ కార్డుల్లో పేర్లు, వివిధ సాంకేతిక కారణాల చేత రుణమాఫీ అందని రైతులకు ఎల్లుండి జరగబోయే రైతు పండుగ సభలో ముఖ్యమంత్రి శుభవార్త చెప్పి వారికి రుణాలు మాఫీ చేస్తారని తెలియజేశారు, రైతును రాజు ను చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే



జిఎంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. రుణమాఫీ అమలు చేయడంతో పాటు, బోనస్ ను సైతం రైతులకు అందిస్తున్నామని తెలిపారు, త్వరలోనే రైతుబంధు పథకం అమలుకు సంబంధించి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి సభలో కీలక ప్రకటన చేస్తారని తెలిపారు. రైతు పండుగ సందర్భంగా... రైతు అవగాహన సదస్సులో రైతులకు వ్యవసాయ రంగంలో మరింత ప్రగతిని సాధించేందుకు శాస్త్రవేత్తలు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు.ఎమ్మెల్యే లు యెన్నం. శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు.రైతు అవగాహన సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన 150 స్టాళ్లను పరిశీలించి, తదనంతరం రైతు అవగాహన సదస్సు విచ్చేసిన రైతులతో మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆదర్శ రైతులు, వ్యవసాయ రంగ మేధావులు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు, తెల్లకార్డు లేకపోవడం, బ్యాంకు, ఆధార్ కార్డుల్లో పేర్లు, వివిధ సాంకేతిక కారణాల చేత రుణమాఫీ అందని రైతులకు ఎల్లుండి జరగబోయే రైతు పండుగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పి వారికి రుణాలు మాఫీ చేస్తారని తెలియజేశారు, రైతును రాజు ను చేయడమే తమ ప్రభుత్వ దేయమని పేర్కొన్నారు.తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. రుణమాఫీ అమలు చేయడంతో పాటు, బోనస్ ను సైతం రైతులకు అందిస్తున్నామని తెలిపారు, త్వరలోనే రైతుబంధు పథకం అమలుకు సంబంధించి..ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారు ఎల్లుండి సభలో కీలక ప్రకటన చేస్తారని తెలిపారు. రైతు పండుగ సందర్భంగా... రైతు అవగాహన సదస్సులో రైతులకు వ్యవసాయ రంగంలో మరింత ప్రగతిని సాధించేందుకు శాస్త్రవేత్తలు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు.



## రైతు భరోసాకు ఎగనామం

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ %శ%లో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

**మొదటి పేజీ తరువాయి...**

ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాస్తవాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

**మొదటి పేజీ తరువాయి...**

రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఉభయ సభలు నేటికి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి. గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడిరచారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

**మొదటి పేజీ తరువాయి...**

గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.



## వయనాడ్ ఎంపీగా ప్రియాంక గాంధీ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట'

### డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి సిద్ధమైంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం పట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలను వెల్లడిరచారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించనున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు ఇందులో పాల్గొంటారని కేటీఆర్ చెప్పారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని%చి%. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని%చి% ముఖ్యమంత్రికి ఢల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుందని వివరించారు. ఈ నివేదికలోని అంశాలను శాసనసభ వేదికగా లేవనెత్తనున్నట్లు ప్రకటించారు.

# మాలల ఆత్మగౌరవం కోసం పోరాటం

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్,నవంబర్ 28(ప్రభాత ఉదయం): రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉన్న మాలలకు సరైన గుర్తింపు దక్కడం లేదని మాలల ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మాలల ఆత్మ గౌరవం కోసం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌడ్ లో మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని, డిసెంబర్ 1న జరిగే ఈ సభకు పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు.మాలలంతా సింహగర్జనలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబరు 1న లక్షలాది మందితో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాలల కోరారు.మాలలపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని,మాలల ఆస్థిత్వాన్ని కాపాడుకోవాలి అని ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన వర్గీకరణ తీర్పు కుల వివక్ష మాత్రమేనని,అన్ని రాజకీయ పార్టీలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు.రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారని, అందరం ఏకతాటి పైకి వచ్చి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడానని,ప్రస్తుతం ఎన్ని విమర్శలు వచ్చినా,ఎవ్వరు సహకరించకపోయినా మాల



సమావేశంలో పాల్గొన్న మాల సంఘాల నాయకులు

జాతి కోసం ముందుండి కొట్లాడుతానని తెలిపారు. మాలలు ఐక్యంగా ఉండాలని,మాల జాతి ఆత్మగౌరవం కోసం తాను పోరాడడానికి ముందుకు రావాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు పునరాలోచన చేయాలని,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే సింహగర్జనకు మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చే యాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని అన్నారు.ఈ విషయాన్ని గుర్తు చేస్తూ మనువాదులకు సపోర్టు చేస్తున్న మంద కృష్ణమాదిగ మనువాదాన్ని వీడి దళితులుగా మనం ఒకటి కావాల్సిన అవసరంఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాలల నాయకులు శ్రీధర్,బల్వంత్,పచ్చ శీనివాస్, పచ్చ నర్సింగ్ రావు, మంత్రి చంద్రశేఖర్, పంబాల రాజు,గొడుగు సంజీవ,పత్యార నరసింహ,పెండ్యాల జంగయ్య, ఏర్పుల కుమార్,శంకర్,యాదయ్య,కార్తీక్,నాని,సజ్జు, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న ఐఐఆర్ఆర్ డైరక్టర్ డాక్టర్ ఆర్ ఎం సుందరం, ఆ సంస్థ ఉన్నతాధికారులు డాక్టర్ ఆర్ మహేందర్ కుమార్, డాక్టర్ ఎం బి బి ప్రసాద్ బాబు, షితాన్ను కుమార్, టిడియస్ ప్రకాష్, ప్రదీప్ సింగ్ లు

## అధికార భాషా అమలులో రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థకు అవార్డు

బుద్వేల్, నవంబరు28(ప్రభాత ఉదయం): అధికార భాష అయినా హిందీని అమలు చేయడంలో రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ చేస్తున్న కృషికి అవార్డు లభించింది. గురువారం రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ ఐ పీ హెచ్ ఎం) లో జరిగిన జాతీయ సదస్సులో ఈ అవార్డును ఎన్ఐపి హెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. ఆర్ ఎం సుందరం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ పీ హెచ్ ఎం కు చెందిన డాక్టర్ జ్యోతి సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.




జాతీయ నూనే గింజల పరిశోదన సంస్థలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

## జాతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ వారి నూతన ఆవిష్కరణల ఒరవడి..

### విత్తన సంరక్షణలో మేటి మైలు రాయి
### శాస్త్రవేత్త డాక్టర్ కేఎస్‌వీ పూర్ణ చంద్రిక, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌డీ ప్రసాద్

రాజేంద్రనగర్,నవంబర్28(ప్రభాత ఉదయం): హైదరాబాద్ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ(ఐసీఏఆర్-ఐఐఓఆర్) నూనెగింజల్లో పలు అధిక దిగుబడినిచ్చే వంగడాలను అభివృద్ధి చేయడంతో పాటుగా గత మూడు దశాబ్దాలుగా జీవ నియంత్రణ సాంకేతికత రంగంలో వివిధ ట్రైకోడెర్మా, బిటి,సంబంధిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో దేశ వ్యాప్తంగా ఘనత సాధించడం సంతోషంగా ఉందని శాస్త్రవేత్త డాక్టర్ కేఎస్‌వీ పూర్ణ చంద్రిక,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌డీ ప్రసాద్ అన్నారు.ఈ సాంకేతికతను ప్రాచుర్యంలోకి తెచ్చి,పెద్ద ఎత్తున రైతు స్థాయిలో వినియోగాన్ని పెంచే దిశలో గురువారం డాక్టర్ టీఆర్ డీడీజీ సీఆర్‌సీపీ సైన్సెస్,భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి,సంచాలకులు డాక్టర్ ఆర్‌కే మాథుర్,భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థల ఆధ్వర్యంలో వివిధ జాతీయ స్థాయి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు,విత్తన సంస్థలతో పరస్పర అవగాహన ఒప్పందం,ఉత్పాదనల ఆవిష్కరణ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సాంకేతికతను దేశ వ్యాప్తంగా 60 కన్నా ఎక్కువ పరిశ్రమలకు అందచేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుత మారుతున్న వాతావరణ పరిస్థితులు కారణంగా అధిక ఉష్ణోగ్రత,బెట్ట పరిస్థితులకు పంటలు గురి కాబడుతున్నాయన్నారు.అధిక రసాయన ఉత్పత్తులు వినియోగం కారణంగా,భూమిలో ఉండే అవశేషాలు వల్ల ఆవశ్యక పోషకాలు మొక్కలకు అందకుండా పోతున్నాయి.అంతేకాక నేలలో ఉండే మొక్కలకు మేలు కలిగించే వివిధ సూక్ష్మ జీవుల వైవిధ్య నాశనానికి కారణం అవుతున్నాయి.పంట దిగుబడి పెంచడానికి,సమస్యలను అధిగమించడానికి సేంద్రియ వ్యవసాయ పద్దతులను అవలంభించడం,మొలకెత్తే విత్తనాన్ని సీడ్ ట్రీట్మెంట్ ద్వారా కాపాడుకోవటడం చాలా ముఖ్యం.రైతు స్థాయిలో ఈ పద్దతి చాలా వరకు నిర్లక్ష్యానికి గురి కాబడుతోంది.ఈ లక్ష్య సాధనలో,జాతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ,మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా వంటి వివిధ సూక్ష్మ జీవులతో పాటుగా,మొక్కల పెరుగుదలకు దోహదపడే ఇతర సూక్ష్మ పోషకాలు,క్రిమి శిలీంద్ర సంహారక మందులు వంటివాటిని,విత్తనాలపై అప్లై చేయడానికి బయో పాలిమర్ ఆధారిత సీడ్ కోటింగ్ విధానాన్ని అభివృద్ధి చేసింది.ఈ నూతన ఆవిష్కరణకు పేటెంట్ లభించింది.ఈ ఆవిష్కరణను శాస్త్రవేత్త డాక్టర్ కేఎస్‌వీ పూర్ణ చంద్రిక,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌డీ ప్రసాద్ చేపట్టారు.



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

## పూలే కృషి మరువలేనిది

### మహాత్మా జ్యోతిబా పులే ఆశయాలకనుగుణంగా పని చేయాలి
### బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే
### మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ, యువ నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్

బుద్వేల్, నవంబర్ 28( ప్రభాత ఉదయం): బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు వక్తలు కొనియాడారు.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ఆవరణలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ, యువ నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే బడుగు,బలహీన వర్గాల ఆత్మగౌరవమన్నారు.వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయా సాధనకు కృషి చేయాలన్నారు.కుల రహిత సమాజం కోసం పూలే చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.పోరాటం చేసి,అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు.ఏళ్ల క్రితమే బహుజనుల కోసం,వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కె.కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు పనులు చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్

### కస్టమర్‌తో డబ్బులు తీసుకొని పనిచేయడంలేదు, డబ్బులు ఇవ్వడం లేదు
### ఆర్టిజన్ సీతారాంపై చర్యలు తీసుకోవాలని డి ఈ కి ఫిర్యాదు చేసిన బాధితుడు

రాజేంద్రనగర్, నవంబరు 28(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ లో ఆపరేటర్ గా పని చేస్తున్న సీతారాం ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయటానికి డబ్బులు తీసుకుని వేధిస్తున్నాడని కస్టమర్ జనార్ధన్ గౌడ్ డి ఈ కి ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... లక్ష్మిగూడ లో జనార్ధన్ చిన్న యూనిట్ను ప్రారంభించడానికి విద్యుత్ శాఖలో ఆర్టిజన్గా పనిచేస్తున్న సీతారాముని ఆశ్రయించాడు. అందుకు అవసరమయ్యే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని జనార్ధన్ గౌడ్ విద్యుత్ ఆర్టిజన్ గా పనిచేస్తున్న సీతారాముని కలిశాడు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటానికి మాట్లాడుకుని రెండు లక్షల రూపాయలు సీతా అడ్వాన్స్ కు ఇచ్చాడు. ఆగస్టు నెలలో అడ్వాన్స్ తీసుకున్న సీతార మ్ అటు పనిచేయడు ఇటు డబ్బులు తిరిగి ఇవ్వడు తనకు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో యూనిట్ ప్రారంభం కాక నష్టపోతున్నానని రోజు ఎంత తిరిగినా ఫలితం లేకుండా పోయిందని దీంతో తాను శివరాంపల్లిలోని విద్యుత్తు డిఇ కార్యాలయంలో ఆర్టిజన్ సీతారాంపై ఫిర్యాదు చేశానని వెల్లడించారు. విద్యుత్ శాఖలో ఆర్టిజన్ గా పనిచేస్తూ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు పనులు చేస్తున్న సీతారాం పై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు జనార్ధన్ కోరారు.



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన పెండ్యాల సాయి మల్లిక్



రాజేంద్రనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, కొలన్ సుభాష్ రెడ్డి, కె. కృష్ణమా చారి తదితరుల

## సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### బీఆర్ఎస్ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి

బుద్వేల్,నవంబర్ 28(ప్రభాత ఉదయం): బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ యువ నాయకుడు,మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తనయుడు పి.కార్తీక్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ చౌరస్తాలోని జూనియర్ కళాశాల ఆవరణలోని పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి పి.కార్తీక్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...సమాజంలో కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు.అంటరానితనం,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు.మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు.పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తుందన్నారు.బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.వెనుకబడిన బడుగు,బలహీన వర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ,ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి,సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,అక్కెమ్ రఘు యాదవ్,నోముల రాము యాదవ్,చిత్తారి,రఘు ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్,కృష్ణమాచారి,రావుల జంగయ్య యాదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు పూర్తయిన ఏర్పాట్లు

### జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు

రాజేంద్రనగర్,నవంబర్ 28 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా స్థాయి 52 వ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024 - 25,12వ ఇన్ స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన, 2023-24 కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు.రెండు రోజులపాటు శంషాబాద్ నర్కుడ రోడ్ ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సిలెన్సీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ప్రదర్శన శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు,సమాచార సాంకేతికత శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్,జిల్లా ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొననున్నట్లు వారు తెలియజేశారు.ఈ సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ శిక్షణ,పరిశోధన సంస్థ ప్రకటించిన సుస్థిర భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర మరియు సాంకేతికత పాత్ర అనే ప్రధానాంశము క్రింద 7 ఉపఅంశముల పాజక్టులు,ఉపాధ్యాయ, ఛాత్రోపాధ్యాయ ప్రదర్శనలు కూడా ఈ కార్యక్రమంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్లకు చెందిన మండల పరిషత్,జిల్లా పరిషత్,ప్రభుత్వ,ట్రైబల్, మోడల్,కేజీబీవీ,సాంఘిక సంక్షేమ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజక్టులను ప్రాథమికోన్నత,ఉన్నతస్థాయి విభాగాలలో సుమారు బాల స్తరీయ్ వైజ్ఞానిక్ ప్రదర్శనను క్రింద 400 ప్రాజెక్టులు,2023-24 లో ఇన్స్పైర్ మానిక్ కు సంబంధించిన 94 ప్రాజెక్టులు మొత్తం సుమారు 500 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నాయని వారు తెలియజేశారు.ఈ ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు,వారి వెంటవచ్చే గైడ్ ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు తెలియజేశారు.ప్రతి ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సైన్స్ ఉపాధ్యాయులు చొరవ తీసుకొని విద్యార్థులను ప్రోత్సహించి నాణ్యమైన ప్రాజెక్టులను ప్రదర్శనకు తీసుకురావాలని వారు సూచించారు.ఇతర వివరములకు జిల్లా సైన్ అధికారి శ్రీనివాసరావును 9395390985 నెంబరు ద్వారా ఫోన్ లో సంప్రదించాలని తెలిపారు.

# జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎన్నిక





గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం) జిల్లా కబడ్డీ అసోసియేషన్(అడహక్) ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్ ను ఈ రోజు అనగా తేదీ: 28.11.2024 గురువారం నాడు తేరుమైదానం గద్వాల యందు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కన్వీనర్ అబ్రహం , జిల్లా అడహక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ శ్రీమతి స్నిగ్ధరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ...కబడ్డీ క్రీడా అనేది శారీరక మరియు మానసిక సమన్వయానికి సంబంధించిన క్రీడా అని జోగులాంబ గద్వాల జిల్లాకు జాతీయ స్థాయిలో పేరు తీసుకు వచ్చిన క్రీడాకారిణి లు మన దగ్గర ఉండడం మనకు గర్వకారణం అన్నారు. ఇప్పుడు జరగబోయే సెలక్షన్ ట్రయల్స్ లో చక్కటి ప్రదర్శనను కనబరిచి రాష్ట్రస్థాయిలో మన జిల్లా కు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కృష్ణవేణి రామాంజనేయులు బండల పద్మావతి వెంకట్రాములు గా, ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ విజయ్ , కౌన్సిలర్ బండల పాండు, పి డి నగేష్, రాజారెడ్డి , జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తిరుపతి, రజినీ కాంత్, సర్వేశ్వర్ రెడ్డి, కొత్త సురేష్, రాజశేఖర్, మంజునాథ్ , పి ఈ టీ లు రాధ, రేష్మ, శాంతి, మోహన్ బాబు, దౌదర్పల్లి రాము, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు , మహిళా క్రీడాకారిణిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి

## 6 గ్యారంటీలు 66 వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ శ్రేణులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి సూచించారు. గురువారం గద్వాల పట్టణంలోని డికె బంగ్లాలలో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తికావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలకు కౌంటర్ గా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో '6 అబద్ధాలు 66 మోసాలు' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో రోజు ఒక్కో విధంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా డిసెంబర్ 1నుంచి డిసెంబర్ 5 వరకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 వైఫల్యాలపై డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 1న జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు చార్జిషీట్, డిసెంబర్ 2న తేదీన గద్వాల నియోజకవర్గంలో బైక్ ర్యాలీ, డిసెంబర్ 3న అల్లంపూర్ నియోజకవర్గంలో బైక్ ర్యాలీ డిసెంబర్ 4అన్ని మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగాడుతూ చార్జిషీట్ నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 5 వ తేదీన అల్లంపూర్ నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ ఉంటుందని, డిసెంబర్ 7 వ తేదీన గద్వాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ విద్యా సాగర్ రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివా రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కెకెరెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి సీనియర్ నాయకులు నాగేశ్వర రెడ్డిరాజశేఖర్ శర్మ, మధుసూదన్ రావ్, నాగ మల్లయ్య తదితరులు ఉన్నారు.



## డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం)అంబటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు, వాటి చెల్లింపులు విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతుల పండుగ కార్యక్రమానికి ముందే ఇప్పటి వరకు సేకరించిన ధాన్యానికి 30వ తేదీలోపు డబ్బులు రైతుల ఖాతాలకు జమ అయ్యేటట్లు ఆన్ లైన్ ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఆన్ లైన్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వరి ధాన్యం సేకరణ త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, అడిషనల్ పిడి నర్సింలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.




జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న అధ్యాపకులు

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణ పరిధిలోని నదీ అగ్రహారం పీజీ కళాశాల గద్వాలలో గురువారం మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని, సత్య శోధక్ సమాజం ద్వారా అంటరానితనం,కుల నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. దేశంలో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసి మహిళోద్ధరణకు పాటు పడ్డారని ప్రశంసించారు. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, గణేష్, రంగారెడ్డి, నవీన్ గౌడ్, డా. మహేందర్, రఫీ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుల పండుగలో ఆనంద ఉత్సాహాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 38(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సహాల్లో భాగంగా రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సులో దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ సీడ్స్ వారి వారి పరిశోధన వరి సీడ్స్ స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా కొత్తకోట రైతులతో ఏర్పాటుచేసిన 150 స్టాళ్లను పరిశీలించి తదనంతరం రైతు అవగాహన సదస్సుకు కొత్తకోట మండలం నుంచి వచ్చిన రైతులతో కలిసి అధిక దిగుబడి నిచ్చే తెగుళ్లను చాలా వరకు తట్టుకునే రకము సీడ్స్ రైతులకు అంది ఇవ్వాలని సీడ్స్ వారిని కోరడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, పి మోహన్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాను రెడ్డి, రామ్ లాల్ నాయక్, రాముల నాయుడు, బుచ్చన్న, గోకరయ్య, వెంకటేష్, రామచంద్రయ్య చాలామంది రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.



## బ్రెయిన్ యోగాతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందుతుంది

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రభాత ఉదయం): గద్వాల:బహుళ ప్రయోజనాలున్నా సూపర్ బ్రెయిన్ యోగా ప్రతి రోజు చేసినట్లుతే ఏకాగ్రత, జ్ఞాపకాశక్తి పెంపొందుతుందని రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజీళ్ళ మాష్టారు పేరొందిన అందె జీవన్ రావు అన్నారు. గురువారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజీళ్ళ మాష్టారుగా పేరొందిన అందె జీవన్ రావు "సూపర్ బ్రెయిన్ యోగా" అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని, ఈ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు ఆయన వివరించారు. క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన విద్యార్థులలో జ్ఞానము, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్యా పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మకత, ఆసక్తి, మానసిక శక్తి, మానసిక సమతుల్యత, రోగ నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు. పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగాను ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో విద్యార్థులచే చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని తెలిపారు. తరువాత కార్యశాలలలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను అందె జీవన్ రావు తగిన సమాధానాలతో నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జహురోద్దీన్ మరియు సీనియర్ ఉపాధ్యాయులు రాజనందం మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

## వేగం కన్నా ప్రాణం ముఖ్యం

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

కొత్తకోట, నవంబర్ 28(ప్రభాత ఉదయం) వేగం కన్నా ప్రాణం ముఖ్యం, మన కొరకు మన పై ఆధారపడిన కుటుంబాల కొరకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. కొత్తకోట పోలీస్ శాఖ మరియు వెస్టన్ ఆంధ్ర టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారము కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవానికి నేషనల్ హైవే భద్రత అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ గిరిధర్, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్, కలిగి సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించాలని డ్రైవర్లకు, విద్యార్థులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. మన జిల్లాలో జనవరి నుండి ఇప్పటివరకు 126, మంది వివిధ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని. రాష్ట్రంలో సంవత్సరానికి 20వేల, మందికి యాక్సిడెంట్లు జరిగాయని అందులో 7000,మంది చనిపోయారని, 20,000 మందికి వివిధ అవయవాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువగా అతివేగం కారణంగా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని అందులో యువకులు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదాలపై ప్రజలు, యువత అవగాహన కలిగి ప్రమాదాల బారిన పడకుండా మీ ఆలోచనలు దేశ అభివృద్ధిపై ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ఈ అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదంలో ఉన్న వ్యక్తి కి ప్రథమ చికిత్స, ప్రాణాలు ఎలా కాపాడాలి అనే అంశంపై ప్రథమ చికిత్స ట్రైనర్ సంతోష్ కుమార్, డ్రైవర్లకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ దీప, కొత్తకోట సిఐ రాంబాబు, ఎస్సై మంజునాథ రెడ్డి, ఫైజల్ పెబ్బేరు,పెద్దమందడి, శ్రీరంగపురం, ఎస్సైలు,డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

### బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు! శివసేనకు 12 మందికి మంత్రి పదవులు అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు

ముంబె, నవంబర్ 38(ప్రభాత ఉదయం) మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.